## పేదలకు అండ.. సీఎం సహాయనిధి



బాధితుడికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్సీ దయానంద్‌గుప్తా

ఎల్బీనగర్, ఫిబ్రవరి 24: పేదలకు సీఎం సహాయ నిధితో ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా అన్నారు. సీఎంఆర్ ఎఫ్ నుంచి నల్లకుంటకు చెందిన కొండే దుర్గాదాస్‌కు. రూ. 60 వేలు మంజూరు కాగా ఆ చెక్కును సోమవారం బాధితుడికి ఎమ్మెల్సీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయ నిధి ప్రజలకు అండగా నిలుస్తున్నందన్నారు.

## వీధి కుక్కలకు నీటితొట్ల ఏర్పాటు



నీటి తోట్లను ప్రారంభిస్తున్న ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య

ఎల్బీనగర్, ఫిబ్రవరి 24: వేసవికాలంలో వీధి కుక్కలకు తగినంత నీరు దొరకక కరవడానికి ఆస్కారం ఉంటుందని హయత్‌నగర్ ఉప కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య అన్నారు. హయత్‌నగర్ సర్కిల్‌లో వీధి కుక్కల కోసం సర్కిల్ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన నీటి తొట్లను ఉప కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హయత్‌నగర్ సర్కిల్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో 250 నీటి తొట్లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ యాదగిరి వెటర్నరీ ఆఫీసర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ముచ్చర్ల గ్రామ రైతులు

కందుకూరు, ఫిబ్రవరి 24 : రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండలంలోని ముచ్చర్ల గ్రామ రైతులు అన్నారు. సోమవారం కందుకూరు విద్యుత్ కార్యాలయంలో నిరసన తెలిపిన అనంతరం వ్యవసాయానికి మెరుగైన విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు కాస నరసింహ,భిక్షపతి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ సమస్య మొదలైందని తెలిపారు. గత ఏడాది కాలంగా లోఓల్టేజీ సమస్యతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా కావడం లేదన్నారు. దీంతో వ్యవసాయ బావుల వద్ద మోటర్లు, స్టాటర్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇండ్లల్లో టీవీలు, ఫ్రిడ్జిలు కాలిపోయి ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. విద్యుత్ సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదన్నారు. తక్షణమే విద్యుత్ సమస్యను పరిష్కరించాలని, లేకుంటే ఏడీఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, రైతులు, మహిపాల్‌రెడ్డి, నరసింహ, దామోదర్‌రెడ్డి, రాజు, భిక్షపతి, జంగయ్య, రాజు పాల్గొన్నారు.

## నేడు అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం

బడంగ్‌పేట్, ఫిబ్రవరి 24: జల్‌పల్లి మున్సిపాలిటీ అధికారులతో మంగళవారం మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. మున్సిపాలిటీలో ఉన్న పెండింగ్ పనులు, చేయాల్సిన పనులు, వేసవిలో అనుసరించాల్సిన అంశాలపై చర్చించనున్నారు. అనంతరం కల్యాణలక్ష్మి చెక్కులు, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు.

## మార్గం రాజేశ్‌కు సన్మానం



ఆర్కేపురం, ఫిబ్రవరి 24: ఎల్‌బీ నగర్‌లోని అనాథ విద్యార్థి గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్‌ను తెలంగాణ మాజీ ఎలక్షన్ కమిషనర్ పార్థసారథి సోమవారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ మార్గం రాజేశ్ అనాథ విద్యార్థులను ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదివిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ రామారావు, డాక్టర్ కళ్యాణ్, శివపాల్‌సింగ్, నారాయణ, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యంపై విద్యార్థులకు అవగాహన



సైదాబాద్, ఫిబ్రవరి 24: భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ ఆధ్వర్యంలో సోమవారం గడ్డి అన్నారంలోని ఓ కళాశాలలో ప్రకృతి ఆధారిత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ ఇన్‌చార్జి డైరెక్టర్ జీపీ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రకృతి ఆధారిత ఆహారం, జీవనశైలి ప్రకారం ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలన్నారు. ఆయుర్వేదంలో మూడు దోషాల(వాత, పిత్త, కఫ) ద్వారా నిర్ణయించబడుతుందన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సమతుల్యమైన ఆహారం తీసుకోవడంలో ఆయుర్వేదం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఆయుష్ అధికారులు పాల్గొన్నారు.

## మాట తప్పిన రేవంత్ సర్కార్ : సీపీఐ

- మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి చలో కలెక్టరేట్



నినాదాలు చేస్తూ కలెక్టరేట్‌కు తరలుతున్న సీపీఐ నాయకులు మధ్యాహ్న భోజన కార్మికులు

కందుకూరు, ఫిబ్రవరి 24 : సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదని సీపీఐ మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ అన్నారు. ఎన్నికలకు ముందు మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ. 10 వేల వేతనం అందిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే పట్టించుకోవడంలేదని విమర్శించారు. సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బాల్‌రాజ్ మాట్లాడుతూ.. గత ఆరు నెలలుగా 9, 10 తరగతుల విద్యార్థులకు వండి పెట్టిన బిల్లులు రావడంలేదన్నారు. ప్రభుత్వం కోడిగుడ్డుకు పది రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కార్మికులను పర్మినెంట్ చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీ లను నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు ప్రభావతి, అశ్విని, గీత, బాలమణి, లక్ష్మమ్మ, కృష్ణవేణి, స్వప్న పాల్గొన్నారు.

## రంజాన్‌కు ఏర్పాట్లు పూర్తి చేయండి



జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పహాడీషరీఫ్, ఫిబ్రవరి 24 : రానున్న రంజాన్ పర్వదినానికి మున్సిపాలిటీ పరిధిలోని మసీదులు, బాహ్య ప్రాంతాల్లో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు సోమవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేచారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. వివిధ వార్డుల్లో రోడ్లు బాగా దెబ్బతిన్నాయని, వాటికి మరమ్మతులు చేపట్టాలన్నారు. స్ట్రీట్ లైట్స్ సైతం పనిచేయడంలేదన్నారు. మసీదుల్లో మరమ్మతులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఉపవాసం ఉండే ముస్లింలకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జల్లపల్లి మున్సిపల్ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు షర్ఫుద్దీన్ హమీద్, మాజీ కౌన్సిర్ షేక్ ఆఫ్జల్, సయ్యద్ అరిఫ్‌అలీ, అబ్బాస్, అజిమ్‌ఖాన్, మహమ్మద్ సలీమ్, అలీమ్ ఆన్సారీ తదితరులున్నారు.

## వ్యవసాయ రంగంలో డ్రోన్లను వినియోగించుకోవాలి



వనస్థలిపురం, ఫిబ్రవరి 24: వ్యవసాయ రంగంలో డ్రోన్లను వినియోగించుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఐ. శ్రీనివాస్ అన్నారు. హయత్‌నగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ, ఇఫ్కో ఆధ్వర్యంలో 'వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం'పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక వ్యవసాయంలో పరికరాలు ఎంతో సహాయకారిగా ఉంటాయన్నారు. డ్రోన్లు, ఐవోటీ, ఏఐ వంటి సాంకేతికత ద్వారా యాంత్రికరణ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ క్రీడాకారుడికి సన్మానం



క్రీడాకారుడు వస్రం నాయక్‌ను సన్మానిస్తున్న చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్ తదితరులు

సైదాబాద్, ఫిబ్రవరి 24 : దివ్యాంగుల జాతీయ, అంతర్జాతీయ క్రికెట్ పోటీల్లో రాణిస్తున్న క్రీడాకారుడు వస్రం నాయక్‌ను చంచలగూడ జైలు సూపరింటెండెంట్ శివకుమార్‌గౌడ్ సన్మానించారు. సోమవారం తన కార్యాలయానికి విచ్చేసిన క్రీడాకారుడికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. నల్ల గొండ జిల్లా మాటూరు గ్రామానికి చెందిన ధనావత్ వస్రం నాయక్ నిరుపేద కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే తల్లిని, నాలుగెండ్ల క్రితం తండ్రిని కోల్పోయినప్పటికీ ఒకవైపు చదువు, మరో వైపు దివ్యాంగుల క్రికెట్ పోటీల్లో విశేష ప్రతిభను కనబరుస్తూ రాణి స్తున్నాడని అన్నారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో చంచల్‌గూడ జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ దేవులా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో ఏఐ ల్యాబ్ ప్రారంభం



మేడ్చల్, ఫిబ్రవరి 24: మేడ్చల్ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ ఏఐ ల్యాబ్‌ను మండల విద్యాధికారి రంగాచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృత్రిమ మేధ ద్వారా పిల్లలకు చదవడం, రాయడం నేర్పిస్తామన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో జిల్లాకు ఆరు పాఠశాలల్లో ఈ ల్యాబ్‌ను విద్యాశాఖ ప్రారంభించిందన్నారు. అందులో భాగంగా మేడ్చల్‌లో ల్యాబ్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. విద్యార్థుల్లో ప్రగతి సాధించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమని తెలిపారు.

**RANGA REDDY CO-OP. URBAN BANK LTD.**
(Regd. No. T.B. 503)
H.No. 11-9-8, Abhiteja RB Castle, Ground Floor 4 & 5, Nagole Road,
Lakshmi Nagar Colony, Kothapet, Hyderabad-500 102. R.R. Dist.
Tel: 040-24053232, 24053899.
www.rangareddybank.com, e-mail: rangareddybank@gmail.com

Date: 24-02-2025

**NOTICE OF GENERAL BODY MEETING**

Notice is hereby given to the members that the General Body Meeting of Ranga Reddy Co-op. Urban Bank Ltd. (TB.503), Kothapet, RR Dist. will be held on Friday 21st March, 2025 at 11.30 AM in the cellar of our Bank Premises to transact the following business:

1. To consider Annual Administrative Report for the year 2024-25.
2. To approve the Receipts and Payments from 01-04-2024 to 28-02-2025.
3. To approve all the investments/withdrawals and securities purchased/sold from 01-07-2024 to 28-02-2025.
4. To approve all types of loans sanctioned from 01-04-2024 to 28-02-2025.
5. To review all overdue/NPA accounts and loans caused under legal action.
6. Presentation of Budget for 2025-26. To approve Annual Budget of Income and Expenditure for the year 2025-2026.
7. To ratify shares issued/closed/transferred from 01-07-2024 to 28-02-2025.
8. To approve appointment of Statutory Auditor for Financial Year 2024-2025.
9. Any other subject with the permission of the Chair.

(By order of the Board of Directors)
**Sd/- B.VENKATESWARA RAO, Chief Executive Officer.**
Place: Kothapet, Hyd (RR Dist.), Date: 24-02-2025.

**Important Note to Members**

1. Members are requested to bring their share certificates/identity cards for identification.
2. Members who do not have identity cards are requested to bring 3 passport size photographs noting their Names, No of shares held and Certificate No. on the reverse side of the photographs, handover them in Reception Counter and collect the identity cards.

## అన్నదానానికి ముందుకు రావాలి



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సందీప్ కిశోర్, విజయభాస్కర్

ఆర్కే పురం, ఫిబ్రవరి 24: రెడ్ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీలోఫర్ దవాఖాన వద్ద సుమారు 400 మందికి అన్నదానం చేశారు. తమిళ హీరో సూర్య ఫాన్స్ క్లబ్ తెలంగాణ ప్రెసిడెంట్ సందీప్ కిశోర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నటుడు సూర్య ఎంతోమందికి అన్నదానం, విద్యా దానం చేస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. అలాగే ఆయన అభిమానులమైన తాము కూడా సేవా కార్యక్రమాల్లో పాల్గొం టున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సినీ నటుడు, బతుకమ్మ హీరో విజయ్ భాస్కర్, రెడీ టు సర్వ్ ఫౌండేషన్ చైర్మన పెద్ది శంకర్, ఎస్ క్రియేషన్ అధినేత శేఖర్,లక్ష్మణ్, శివప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణలో అధికారులు విఫలం



మారుతినగర్ రోడ్డులో పేరుకుపోయిన చెత్తకుప్పలను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అరవింద్‌రెడ్డి

వనస్థలిపురం, ఫిబ్రవరి 24 : పారిశుధ్య నిర్వహణలో జీహెచ్ఎంసీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని బీఆర్ఎస్ బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి విమర్శించారు. డివిజన్‌లోని మారుతీనగర్ ప్రాంతంలో పేరుకుపోయిన చెత్తకుప్పలను సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. పారిశుధ్య నిర్వహణతో దోమలు పెరిగి ప్రజలు రోగాలబారిన పడుతున్నారన్నారు. 20కాలనీలకు ప్రధాన రహదారి అయిన మారుతీనగర్ రోడ్డులో కొంతకాలంగా చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధ భరితంగా మారిందన్నారు. డివిజన్ మొత్తం పారిశుధ్యం అస్తవ్యస్థంగా ఉందన్నారు. ఉన్నతాధికారులు పర్యవేక్షణ లోపం కనిపిస్తున్నదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, స్నేహమయినగర్ కాలనీ అధ్యక్షుడు రామాంజనేయులు, వైదేహినగర్ నార్త్ కాలనీ అధ్యక్షుడు పోగుల రాంబాబు, సతీశ్‌చౌదరి, రషీద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐడియల్ మహిళా డిగ్రీ కళాశాలకు న్యాక్ గుర్తింపు

మలక్‌పేట, ఫిబ్రవరి 24: దిల్‌సుఖ్‌నగర్‌లోని ఐడియల్ మహిళా డిగ్రీ కళాశాలకు న్యాక్ గుర్తింపు లభించిందని కళాశాల కార్యదర్శి సీతారామరెడ్డి తెలిపారు. విద్యా ప్రక్రియలు, ఫలితాలు, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న విద్యాసంస్థలను న్యాక్ మూల్యాంకనం చేసి గుర్తింపు ఇస్తుందని పేర్కొన్నారు. తమ కళాశాల యాజమాన్యం, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థుల కృషి ఫలితంగా తాము న్యాక్ గ్రేడ్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.వీణా రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విద్య, ఉద్యోగావకాశాలు తమ విద్యార్థులకు అందే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## మారుతి మందిర్ ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకరాం చేసిన సభ్యులు

మలక్‌పేట ఫిబ్రవరి 24: దిల్‌సుఖ్‌నగర్ మారుతి మందిర్ ధర్మకర్తల పాలకమండలి సభ్యులు సోమవారం ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శేఖర్, ఇన్‌స్పెక్టర్ కిరణ్, ఆలయ ఈవో రవీందర్‌రెడ్డి ధర్మకర్తలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ ఫౌండర్ చైర్మన్, మెంబర్‌గా కనుమూరి సీతారామరాజు, చైర్మన్‌గా చిట్టంపల్లి కిరణ్ కుమార్, ధర్మకర్తలుగా బి.సంధ్య, నరేందర్, శ్రీనివాస్, శ్యామ్‌రాజ్, చంద్రయ్య, అర్చక ఎక్స్ అఫీషియల్ మెంబర్‌గా ఆర్.ప్రహ్లాద్ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మందడి విజయసింహారెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్యామ్‌రావు, ప్రవీణ్, లక్ష్మణ్, గోపాల్, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సైదాబాద్, ఫిబ్రవరి 24 : విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం 33/11 కేవీ లక్ష్మీనగర్ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు చంపాపేట సబ్‌స్టేషన్ ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వినయ్ నగర్ కాలనీలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రెడ్డికాలనీ, కృష్ణానగర్, వినయ్‌నగర్, ఎన్ఎస్ఆర్ కాలనీ, బీఎస్ఎన్ఎల్ క్వార్టర్స్, చంపాపేట,శ్రీనివాస్‌నగర్, బాలాజీనగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## సాంస్కృతిక వారధి వైఎస్‌ఆర్ మూర్తి మృతి



వైఎస్‌ఆర్ మూర్తి(ఫైల్)

సైదాబాద్, ఫిబ్రవరి 24 : సాంస్కృతిక వారధి శ్రీ వేంకటేశ్వర ఆలయం (భక్త సమాజం) వ్యవస్థాపక ప్రధాన పోషకులు, వైఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యెడవల్లి శ్రీ రామచంద్ర మూర్తి ఆదివారం చెన్నైలోని ఆసుపత్రిలో కన్నుమూశారు. సోమవారం సైదాబాద్ పూర్ణోదయ కాలనీలోని ఆయన నివాసంలో పలువురు ప్రముఖులు, కళాకారులు, కాలనీవాసులు, మిత్రులు శ్రేయోభిలాషులు రామ చంద్రమూర్తి భౌతికకాయాన్ని సందర్శించి నివాలర్పించారు. వైఎస్‌ఆర్ మూర్తి కవిగా, వ్యాఖ్యాతగా, కళాకారుడిగా, సమాజ సేవకుడిగా, సాంస్కృతిక రంగ వ్యాప్తి వారధిగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారని కొనియాడారు. వైఎస్‌ఆర్ మూర్తి మరణం కాలనీ సాంస్కృతిక రంగానికి తీరనిలోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

శామీర్‌పేట, ఫిబ్రవరి 24 : శామీర్‌పేట కేఎల్‌ఆర్ జూనియ ర్ కళాశాల 2102-14 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం జరిగింది. కళాశాలలోని ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధ్యాపకులు, తోటి విద్యార్థులు ఆనాటి రోజులను గుర్తు చేసుకున్నారు.

# విద్యార్థులు మానవతా విలువలు పెంచుకోవాలి

- సినీ హీరో సాయికిరణ్



ఆకట్టుకున్న విద్యార్థుల సైనిక ప్రదర్శన

ఆర్కేపురం, ఫిబ్రవరి 24: విద్యార్థులు మానవతా విలువలు పెంపొదించుకోవాలని సినీ హీరో సాయికిరణ్ అన్నారు. సోమవారం చంపాపేట నలంద గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవం కొత్తపేట బీజేఆర్ భవనంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సినీ హీరో సాయి కిరణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రులను గౌరవించాలని, క్రీడల్లో రాణించాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే వివిధ సబ్జెక్టుల్లో పాటు సాధించాలని పిలుపునిచ్చారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతో పాటు అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నామన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సినీ నటి లక్ష్మివర్మ, ప్రముఖ జ్యోతిష్యుడు రామ్మోహన్, ప్రముఖ విద్యావేత శశాంక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 48మందికి ఉద్యోగాలు



శామీర్‌పేట, ఫిబ్రవరి24: జాబ్‌మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గీతారెడ్డి అన్నారు. మూడుచింతపల్లి గ్రామ పంచాయతీ సమావేశ మందిరంలో సోమవారం డీఆర్‌డీవో ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో 48 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జాబ్స్ మేనేజర్ దివాకర్, వివిధ కంపెనీ ప్రతినిధులు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బలాలపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ రాజుకు ఫిర్యాదు చేస్తున్న ఎంఐఎం నాయకులు షఫీ తదితరులు

మలక్‌పేట, ఫిబ్రవరి 24: మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఓల్డ్ మలక్‌పేట డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు చాదర్‌ఘాట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మజ్లీస్ బచావో.. తారిక్ ఫ్యాన్స్ పేరుతో ఇన్‌స్టా గ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడుతున్న సయ్యద్ నజీర్, మహమ్మద్ సమీయుద్దీన్, సాబేర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కొన్ని రోజులుగా ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో మలక్‌పేట ఎమ్మెల్యేను టార్గెట్ చేస్తూ, మైనార్టీ వర్గాల మనోభావాలు దెబ్బతీసేలా వీడియోలు వైరల్ చేశారని, తప్పుడు ప్రచారం చేస్తూ ఎమ్మెల్యేను కించపరుస్తున్న వారిపై విచారణ చేపట్టి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి





చార్మినార్ జడ్‌సీ వెంకన్నకు వినతిపత్రం అందజేస్తున్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్

సైదాబాద్, ఫిబ్రవరి 24 : హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ సోమవారం జీహెచ్ఎంసీ సౌత్ జోన్ చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని మలక్‌పేట మార్కెట్ యార్డులో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో జీహెచ్ఎంసీ అధికారులకు అక్రమ నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు. అక్రమ నిర్మాణాల తో ప్రభుత్వానికి, మార్కెట్ కమిటీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, మార్కెట్ కమిటీ నిబంధనల ప్రకారం నిర్మాణాలు జరగడం లేదనన్నారు. ఇష్టానుసారంగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలతో వ్యాపారులు, రైతులకు తీవ్ర ఇబ్బందికరంగా మారుతుందన్నారు. అక్రమంగా నిర్మించిన వాటిని జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. జడ్సీ సానుకూలంగా స్పందించిన ఆయన తెలిపారు.

## ఉత్తరాల ఉద్యమానికి విశేష స్పందన

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 24: గురుకుల్ విద్యాలయానికి పూర్వ వైభవం సంతరించుకునేలా అభివృద్ధి చేయాలని చేపట్టిన సేవ్‌గురుకుల్ ఉత్తరాల ఉద్యమానికి విశేష స్పందన లభిస్తుంది. ఘట్‌కేసర్ పట్టణంలోని గురుకుల్ విద్యాలయం శిథిలావస్థకు చేరుకొని విద్యార్థులకు సరైన సదుపాయాలు లేకపోవడంతో వెంటనే అభివృద్ధి పనులు చేపట్టి పూర్వ వైభవం కల్పించాలని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ యాదగిరి యాదవ్ సేవ్ గురుకుల్ ఉత్తరాల ఉద్యమం చేపట్టారు. మాజీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ అబ్బాస్(ఇమ్ము) సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు స్పీడ్ పోస్ట్ ద్వారా ఉత్తరాలు పంపించారు. కార్యక్రమంలో కంది ప్రేమ్‌కుమార్, వెంకటేశ్, ఆక్తర్, గోదా సురేశ్, జనార్ధన్, మోతి, కేఫా, అభిలాష్ యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలో ఎంఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలతో పాటు ఎంఫిల్ రిహాబిలిటేషన్ సైకాలజీ పార్ట్ 2 రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు తెలిపారు.

**తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సమక్షంలో, హైదరాబాద్ వద్ద**
**రిట్ పిటిషన్ నెం. 16433/2024**

దిగువ తెలిపిన వారికి,
కె.కృష్ణమ్మ, తండ్రి: వీరయ్య, ఇం.నెం. 1-5-70, న్యూ మారుతీ నగర్, కొత్తపేట్, మారుతినగర్, సరూర్‌నగర్, తెలంగాణ-500 035.

హైదరాబాద్ వద్ద తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సమక్షంలో ప్రతివాది నెం. 8 అయిన మీపై W.P. నెం. 16433/2024 దాఖలు చేయబడినదని తెలియజేయడమైనది. మీరు స్వయంగా / అడ్వకేట్ ద్వారా హాజరు కావాల్సిందిగా సదరు విషయం 11-03-2025కు వాయిదా వేయబడినది. లేనిచో, సదరు విషయం మీ పరోక్షంలో నిర్ణయించబడుతుంది. మీకు సమాచారం నిమిత్తం ఈ ప్రకటన జారీచేయబడినది.
న్యాయస్థాన ఉత్తర్వు ద్వారా

**ఎ.ధీరజ్, అడ్వకేట్**
**డిజెఆర్ చాంబర్స్**
నివాసం: ఫ్లాట్ నెం. 103,
ఇం.నెం.8-2-686/కె/10,
ప్రొమెనేడ్ అపార్ట్‌మెంట్స్, రోడ్ నెం. 12,
బంజారాహిల్స్, హైదరాబాద్,
తెలంగాణ-500 034.

**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ **పసుల భాస్కర్ రెడ్డి, తండ్రి: పసుల కేశవ రెడ్డి,** వయస్సు: సుమారు 49 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ప్లాట్ నెం. 67, వెంకట రమణ కాలనీ, రోడ్ నెం. 4, హస్తినాపురం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వారు నాదర్‌గుల్ గ్రామం, బాలాపూర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి వద్ద గల సర్వే నెం. 64/3/ఆ కొత్తది (పాత సర్వే నెం. 64)లో 519 చ.గజాలు లేదా 433.94 చ.మీటర్లకు సమానమైన మొత్తం విస్తీర్ణంలో, ప్లాట్ నెం. 9 (విస్తీర్ణం 275 చ.గజాలు) మరియు ప్లాట్ నెం. 10 (విస్తీర్ణం 244 చ.గజాలు) కలిగిన ఖాళీ భూమి యావత్తు (సరిహద్దులు: ఉత్తరం: పార్క్, దక్షిణం: ప్లాట్ నెం. 11, తూర్పు: ప్లాట్ నెం. 7 మరియు 8, పడమర: 30'-00'' వెడల్పు రోడ్)ను **(1) ఎల్చల శరణ్యరెడ్డి, తండ్రి: ఎల్చల బాల్‌రెడ్డి,** వయస్సు: సుమారు 27 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం. 4-87, నాదర్‌గుల్ గ్రామం, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా-501 510, తెలంగాణ రాష్ట్రం, **(2) ఎల్చల రమాదేవి, భర్త: ఎల్చల బాల్‌రెడ్డి,** వయస్సు: సుమారు 48 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 4-87, నాదర్‌గుల్ గ్రామం, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా-501510, తెలంగాణ రాష్ట్రం వారి నుండి వారి పరస్పర అంగీకార అమ్మకం ప్రతిఫలానికి కొనుగోలు చేయదలిచారు. అమ్మకం ఒప్పందం 24 ఫిబ్రవరి, 2025న అమలు చేయబడినది.

ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు పైన తెలిపిన ఆస్తిలో ఏదేని హక్కు, టైటిల్ లేదా ప్రయోజనం లేదా సదరు లావాదేవీపై ఏదేని అభ్యంతరం కలిగి ఉన్నచో, అన్ని సంబంధిత ఒరిజినల్ డాక్యుమెంట్లతో సహా ఈప్రకటన ప్రచురణ తేదీ నుండి 7 రోజులలోగా దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. లేనిచో, నా క్లయింట్లు సదరు అమ్మకం లావాదేవీ పూర్తిచేయుటకు ముందుకు సాగుతారు మరియు ఆతరువాత ఎలాంటి అభ్యంతరాలు అనుమతించబడవు.

**కోట్ల సుధాకర్, అడ్వకేట్ & లీగల్ అడ్వైజర్**
ఇం.నెం. 7-3-23, మల్లికార్జున నగర్,
బైరామల్‌గూడ గ్రామం, సరూర్‌నగర్,
హైదరాబాద్-500 079,
**మొబైల్ నెం. 0-9390626508.**
తేది: 24-02-2025